

బీజేపీలో చేరిక

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ గ్రామానికి చెందిన పలువురు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా 30 మంది పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌గౌడ్, దీపక్‌రావ్, వెంకన్న, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కెరమెరి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయులు కుసుమ్‌రావు, శంకర్‌నాయక్, మోతిరాం, బాపురావు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసరాలు అందజేత

లింగాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లొద్దిగుడా గ్రామ పంచాయతీ పరిధిలోగల మోడిగూడా గ్రామంలో తల్లిదండ్రులు కోల్పోయిని పిల్లలకు శుక్రవారం సీఐ రమేశ్, ఎస్సై గంగన నిత్యావసర సరుకులు అందజేశారు. గ్రామానికి చెందిన కనక భీంరావు కనక తిరుమల బాయి దంపతులు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ దంపతులకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. విషయం సోషల్ మీడియాలో వైరల్ అవడంతో సీఐ, ఎస్సై శుక్రవారం పిల్లలను కలసి కొంత నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.

అందరికీ విజయాలు చేకూర్చాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి: విజయదశమి అందరిరీ విజయాలు చేకూర్చాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. దసరా పండగ సందర్భంగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ, వాహన, జమ్మి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఉండే పోలీసులు తమ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను, వాహనాలకు పూజలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్ఐలు అంజన్న, పెద్దన్న, సీఐ బాలాజీ వరప్రసాద్, రాణా ప్రతాప్, ఎస్సైలు పాల్గొన్నారు.

నేతల రాతలు మారనున్నాయ్..



- జిల్లాలో రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ఆశావహుల్లో ఆందోళన
- మహిళ రిజర్వేషన్ వచ్చిన చోట భార్యలను బరిలో నిలిపే యత్నం
- బీసీ రిజర్వేషన్ల పెంపుతో అంచనాలు తారుమారు

చింతలమానేపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లాలోని పలువురు నేతల తలరాతలు మారనున్నాయి. ఈ సారి ఎన్నికల బరిలో నిలిచే అవకాశమే లేకపోవడంతో నేతలంతా దూరందూరంగానే ఉంటున్నారు. గతంలో జడ్పీటీసీ, ఎంపిటీసీ, ఎంపీపీలుగా పని చేసిన నేతలంతా నిరాశతో కనిపిస్తున్నారు. మరి కొందరు నేతలు మండల స్థాయిలో ఉన్న పదవులకు మహిళల రిజర్వేషన్లు ఉన్న చోట వాళ్ల భార్యలను బరిలోకి దింపేందుకు ప్లాన్ చేస్తున్నారు. జిల్లాలో స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూసిన అనేక మంది నేతల పరిస్థితి రిజర్వేషన్లతో తారుమారయ్యింది. పోటీ చేసేందుకు అవకాశమే లేకుండా పోయింది. దీంతో రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పించడంతో జనరల్ స్థానాలు కరువయ్యాయి. దీంతో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ నాయకత్వానికి ఎక్కువగా ప్రాధాన్యత దక్కుతోంది.

గత ఎన్నికల్లో ఎస్టీ రిజర్వుడ్‌గా..

గత ఎన్నికల్లో జిల్లాలో ఎస్టీ రిజర్వుడ్‌గా ఉన్న జడ్పీ పీఠం చైర్మన్ పదవి ఈ సారి బీసీ జనరల్‌కు దక్కడంతో చాలా మంది నేతలు పోటీ చేసేందుకు ఆసక్తి చూపినా జట్పీటీసీ స్థానాలు అనుకున్న స్థానాలు రిజర్వేషన్ దక్కకపోవడంతో ఆశలు ఆవిరవుతున్నాయి. గత ఎన్నికల్లో రెండు మాత్రమే బీసీలకు ఎంపీపీ స్థానాలు కేటాయించగా తాజాగా ఈ సారి ఐదు స్థానాలకు చేరింది. జడ్పిటీసీ స్థానాలు మూడు ఉండగా ఈ సారి ఆరుకు చేరింది. ముఖ్యంగా జడ్పి పీఠంపై ఆశలు పెట్టుకున్న బడా నేతలకు రిజర్వేషన్లు అనుకూలిం చకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్న చర్చ రాజీకయ వర్గాల్లో జోందుకున్నది.

కానీ కొంత మంది బీసీ నాయకులకు సొంత మండలంలో బీసీ రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో వారు ఈ రిజర్వేషన్ ఉన్న మండలాల్లో పదవీ సాధించేందుకు ప్రయత్నాలు మొదలైనట్లు రాజకీయ నిపుణుల్లో చర్చ జరుగుతోంది. అయితే జిల్లాలోని కౌటాల, కాగజ్‌నగర్, కెరమెరి మండలాల్లో బీసీ జనరల్, రెబ్బెన, తిర్యాణి మండలాల్లో బీసీ మహిళ, లింగాపూర్‌లో జనరల్ మహిళ, సిర్పూర్(యూ)లో జనరల్ జడ్పిటీసీ స్థానాలు ఖరారు కాగా ఈ స్థానాల్లో గెలుపొందిన వారికే జడ్పి పీఠం దక్కనుంది. దీంతో ఈ మండలాల్లో కొందరు నాయకులు నాయకులు దృష్టి సారించారు.

చట్టబద్ధత లేకపోవడంతో..

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా పోయిది. దీంతో రిజర్వేషన్లు ఖరారు అయినా సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే కొంత మంది కోర్టునే ఆశ్రయించడంతో విచారణ చేపట్టిన హైకోర్టు అక్టోబరు 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో అందరి దృష్టి అక్టోబరు 8 పైనే పడింది. హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ కన్పిస్తోంది. ఒక వేళ బీసీ రిజర్వేషన్లు చెల్లవని తీర్పు వస్తే ..పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చే అవకాశం కన్పిస్తున్నది. అలాగే 42 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తే బీసీ రిజర్వేషన్లు తారుమారయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో జనరల్ స్థానాలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు యథావిధిగానే ఉన్నా బీసీ రిజర్వేషన్లలో మార్పులు ఉంటాయన్న వాదనలు బలంగా విన్పిస్తున్నాయి.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి



ఖైదీలకు పండ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని కలెక్టర్ వెంకటేష్ దత్రే అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జిల్లా సబ్ జైలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రేంకుమార్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో ఉద్యమించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని చెప్పారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. క్షణికావేశంలో చేసిన పొరపాట్ల వల్ల కుటుంబానికి దూరంగా ఉండి శిక్షలు అనుభవించడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో అహింసా మార్గంలో నడిచి సమాజ సేవకు ముందుకు రావాలని సూచించారు. జైలులో ఖైదీలకు మెరుగైన వసతుల కల్పించాలని జైలర్‌కు సూచించారు. ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ బాలాజీ వరప్రసాద్, డిప్యూటీ జైలర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ్

కాగజ్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలిలు ఐకమత్యంగా ఉండి అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో భవన కమిటి సభ్యులు సిందం చంద్రయ్య, రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య, రాపెల్లి సదానందం, కొంగ సత్యనారాయణ, గుళ్లపల్లి ఆనంద్, గుళ్లపల్లి నాగేశ్వర్ రావు, సుదర్శన్, గడదాసు మల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్, శంకర్, సుదర్శన్ సిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం ప్రారంభం

కాగజ్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ సర్‌సిల్క్ ఏరియాలో గురువారం వృద్ధాశ్రమాన్ని ఎమ్మెల్యేహరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతర సహకారంతో పనులు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

6న ఎస్‌జీఎఫ్ అండర్-17 బాక్సింగ్ పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా పాఠశాల క్రీడా సామాఖ్య ఆధ్వర్యంలో సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని అండర్-17 బాలబాలికల బాక్సింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని జిల్లా విద్యాధికారి దీపక్ తివారి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ వెంకటేష్, నిర్వహక కార్యదర్శి శేఖర్ శుక్రవారం ఒక ప్రకనటలో తెలిపారు. తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కెరమెరి సబ్ స్టేషన్‌లో 33 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నామని ఏఈ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైభవంగా దసరా సంబరాలు

ఆసిఫాబాద్‌రూరల్/రెబ్బెన/వాంకిడి/కాగజ్‌నగర్/పెంచికలపేట/దహెగాం/కెరమెరి/బెజ్జూరు/పెంచికలపేట/చింతలమానేపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం దసరా సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలో గురువారం దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దవాగు సమీపంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో అర్చకులు మధుకర్ శర్మ, మహేష్ శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వమించారు. రావాణసూరుడి దిష్టి బొమ్మ దహన కార్యక్రమంను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన లక్కీ ద్వారా యువ రచయిత రాధాకృష్ణ రావాణ దాహన కార్యక్రమానికి ఎంపికయ్యారు. రాత్రి 7.30 గంటలకు రావణాసూరుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ట్రాఫిక్‌కు సిబ్బందులు లేకుండా సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. దసరా పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, బుల్లితెర దర్శకుడు నిర్మాత నాగబాల సురేష్ కుమార్, బీజేపీ నాయకులు విశాల్, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వివేక్, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, మధు, లక్ష్మణ్‌మూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకన్న, మల్లేష్ తదితరుల పాల్గొన్నారు. ఘనంగా దసరా వేడుకలు కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి తమ వాహనాలకు పూజలు చేశారు. స్థానిక త్రిశూల్ పహాడ్‌పై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హరీష్ బాబు షమీపూజ చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి రావాణసురుడి ప్రతిమకు దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు ఆయాపార్టీల నాయకులు పట్టణ వాసులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తమ అభిమానులు, కార్యకర్తలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వాంకిడి మండలంలో ప్రజలు ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ తమ వాహనాలను శుభ్రంగా కడిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రానికి సమీపంలో గల జమ్మి చెట్టుకు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బెజ్జూరు మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దహెగాం మండలంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దహెగాం పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. కెరమెరి మండల వ్యాప్తంగా దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. రెబ్బెన మండలంలోని చారిత్రాత్మక ప్రదేశమైన గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం, రెబ్బెన ఎల్లమ్మ గుడి, గోలేటి భీమన్న స్టేడియంలలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి ఆకును తెంపుకొని ఒరికొకరు ఇంచిప్పుచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్(టి) మండలం దసరా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే బాలాజీ వేంకటేశ్వరస్వామి వద్ద రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాజా భజంత్రీల మధ్య పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై సురేష్‌ల ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు. పెంచికలపేట మండలంలోని ఆలయాల్లో దసరా సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతలమానేపల్లి మండలంలో గ్రామస్థులు భాజాభజంత్రీల మధ్య శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో శమీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు



దహనం చేస్తున్న రావణుడి ప్రతిమ



సిర్పూర్(టి)లో రథోత్సవంలో పాల్గొన్న ప్రజలు



త్రిశూల్ పహాడ్‌పై పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వృత్తి విద్య ఇంటర్న్‌షిప్‌లో పొందిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఒకేషనల్ ట్రైనర్స్‌లు యెల్మరాజు, రాజసులోచన అన్నారు. దసరా సెలవుల్లో భాగంగా గత పది రోజుల పాటు హెల్త్ కేర్, వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ల భాగంగా నిర్వహించిన శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థుల నిజజీవితంలో సొంతగా రాణించానికి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం, కుంరం సూరు వర్ధంతి పోస్టర్లను ఎమ్మెల్యే కోవ లక్ష్మి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీం మనుమడు సోనేరావు, లాల్‌షావ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి చికిత్స కోసం పలువురు శుక్రవారం విరాళం అందజేశారు. గుండి గ్రామానికి చెందిన కోలె ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన యువకులు విరాళాల ద్వారా సేకరించిన రూ.1,37,421 జమ కావడంతో బాధిత కుటుంబానికి అందజేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి రూ.50 వేల సహాయం అందించారు.

జడ్పీటీసీ టికెట్ కేటాయించాలి

కెరమెరి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): సావర్‌ఖేడ గ్రామానికి చెందిన మాలి సంఘం నాయకుడు, మాజీ సర్పంచ్ తులసీరాం జడ్పీటీసీ టికెట్ కేటాయించాలని గురువారం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావుకు దరఖాస్తు అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

కుల వివక్షపై కేవీపీఎస్ పోరాటం



వాంకిడిలో నినాదాలు చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

వాంకిడి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కుల వివక్షపై కేవీపీఎస్ 27 ఏళ్లలో ఎన్నో పోరాటాలు నిర్వహించిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. మండలంలోని ఖిరిడి గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం కేవీపీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో జరుగుతున్న కుల వివక్షపై కేవీపీఎస్ 27 ఏళ్లలో ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక విజయాలను సాధించిందన్నారు. దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని అన్నారు. వీటిరి అరికట్టాల్సిన పాలకులు దాడులు చేసేవారికి సహకరించడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు కుల వివక్షతకు గురికుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్, నాయకులు నిఖిల్, తిరుపతి, మల్లేష్, అన్నాజీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో శుక్రవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు జెండా ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ కేవీపీఎస్ ఏళ్లుగా కుల వివక్షపై పోరాడుతోందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు దినకర్, పవన్, మల్లేష్, టీకానంద్, కార్తీక్, కృష్ణమాచారి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

పట్టు సాగు రగడ

- ఆదివాసీలను అడ్డుకున్న అటవీ అధికారులు
- అటవీ ప్రాంతంలో ధర్నా నిర్వహించిన పట్టు సాగుదారులు



అటవీ ప్రాంతంలో ధర్నా చేస్తున్న ఆదివాసీలు

కోటపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) మండలంలో పట్టు పురుగుల పెంపకం అటు ఆదివాసీలకు, ఇటు అటవీ అధికారుల మధ్య వివాదానికితెర లేపింది. అటవీ ప్రాంతంలో పట్టు పురుగులను పెంచవద్దని, పట్టు పురుగుల పెంపకం నిషేధం అంటూ అటవీ అధికారులు ఆంక్షలు విధించడంతో పట్టుసాగు దారులు ఆందోళన నిర్వహించారు. రెండురోజుల క్రితం పట్టు సాగుదారులను కావర కొత్తపల్లి అటవీ ప్రాంతంలోకి అటవీ అధికారులు రాకుండా అడ్డుకోవడంతో ఇది క్రమ క్రమంగా ఆందో శనలకు దారి తీసింది. దీంతో రెండు రోజుల క్రితం ఆందోళన నిర్వహించిన పట్టు పురుగుల పెంపకందారులు చెన్నూరుకు వెళ్లి ఎఫ్‌డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అయినా అటవీ అధికారుల్లో మార్పు రాకపోగా శుక్రవారం మరోసారి పట్టు పురుగు పెంపకందారులు ఆందోళన చేపట్టారు. పట్టు పురుగు పెంపకందారులు శుక్రవారం అటవీ ప్రాంతానికి వెళ్లగా అటవీ అధికారులు మరోసారి అడ్డుకోవడంతో పాటు ఈ ప్రాంతంలోకి రావద్దని, ఇక్కడ పట్టు పురుగుల పెంపకం నిషే. దం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో ఆదివాసీ సంఘం నాయకుడు జేక శేఖర్ ఆధ్వర్యంలో పట్టు పురుగు పెంపకం దారులు అటవీ ప్రాంతంలో ధర్నా చేపట్టారు. మండ లంలోని రాజారం, కావరకొత్తపల్లి, అర్జునగుట్ట, ఏదులబంధం గ్రామాలకు చెందిన 750 కుటుం బాలు పట్టు పురుగుల పెంపకంపైనే జీవనాధారం సాగిస్తున్నాయని, ఆరు దశాబ్దాలు గా అటవీ ప్రాంతంలోని నల్లమద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం చేపడుతు న్నా మని, ఇక్కడి పట్టు పరిశ్రమకు రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు ఉందని, ప్రస్తుతం అటవీఅధికారులు అడ్డు కోవడంతో తమపరిస్థితి ఏమిటని బాధిత కుటుంబాల ప్రజలు వాపోయారు. తాము అటవీప్రాంతాన్ని ఆక్రమించుకోవడం లేదని, గుంటభూమి కూడా అటవీ ప్రాంతం భూమి పొంద లేదని, అటవీ ప్రాంతంలో ఉన్న నల్లమద్ది చెట్లపైనే పట్టు పురు గుల పెంపకం చేపడుతున్నామన్నారు. తాము అడవికి ఎలాంటి హానీ చేకూర్చడం లేదని బాధితులు వాపోయారు. సుమారు 2 గంటల పాటు ధర్నా నిర్వ హించగా ఎఫ్ఆర్‌వో సదానందం ఈ ప్రాంతానికి చేరుకుని బాధితులతో చర్చలు జరి పారు. అయినా సఫలం కాకపోగా ఆదివాసీ సంఘం నాయకులను చెన్నూరు అటవీశాఖ కార్యాలయానికి రావాలని సమస్యలుంటే పరిష్కరించుకుందామని అటవీ అధికారులు చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. అటవీశాఖ పట్టుపురుగుల పెంపకాన్ని అడ్డుకుంటే తాము ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆదివాసీ సంఘం నాయకుడు జేక శేఖర్ హెచ్చరించారు.

ఎన్నికల వేళ.. ఖాళీల గోల



ఆసిఫాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం

- జిల్లాలో ఎనిమిది చోట్ల ఎంపీడీవోలు లేరు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎంపీడీవోలు, ఎంపీవోల పాత్ర కీలకం. అటువంటిది జిల్లాలో ఎంపీడీవోలు, ఇతర ఉద్యోగుల ఖాళీలు కలవర పెడుతున్నాయి. సగం మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నవారికే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి పాలన సాగిస్తున్నారు. కొన్నిచోట్ల ఎంపీవోలు, సూపరింటెండెంట్‌లనే ఎంపీడీవోలుగా నియమించారు. జిల్లా మండల పరిషత్తులు, పంచాయతీల ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అక్టోబ రులో విడతల వారీగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ పత్రాల స్వీకరణ ఉంటుంది. ఈ ఎన్నికల్లో మండల స్థాయిలో సహాయక ఎన్నికల అధికారిగా ఎంపీడీవోలే వ్యవహ రిస్తారు. వీరు కింది స్థాయి ఉద్యోగుల సహకారంతో ముందుకు సాగుతారు. పోలింగ్ బూత్‌లలో వసతులు, బ్యాలెట్ పత్రాలు, బాక్సులు, ఓటర్ల జాబితా, వాహనాలు సిద్ధం చేయించడం, నామినేషన్ల స్వీకరణ, పోటీల్లో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఇలా ప్రతి పనిలో వారి పాత్ర ఉంటుంది. ఇంతటి కీలకమైన బాధ్యతలు చూడాల్సిన ఎంపీడీవోలు, కిందిస్థాయి ఉద్యోగుల కొరతతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుం దన్న భయం వెంటడుతోంది.

జిల్లాలో పరిస్థితి ఇలా..

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15మండలాలు, 335 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 15 ఎంపీడీవో పోస్టులకు గాను ఏడుగురు పని చేస్తుండగా ఎనిమిది ఖాళీలు ఉన్నాయి. అలాగే 15 ఎంపీవో పోస్టులకు ఎనిమిది మంది పనిచేస్తుండగా ఏడు ఖాళీలున్నాయి. అలాగే ఆరు సూపరింటెండెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ యా మండలాలు, పక్క మండలాల్లోని ఎంపీవోలు, సూపరింటెండెంట్‌లకే ఎంపీడీవోలుగా కొనసాగిస్తున్నారు. వీరే కాకుండా జిల్లాలో ఏడు ఎంపీ వో, ఆరు సూపరిం టెండెంట్, ఆరు సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంపీవో పోస్టులు ఖాళీగా ఉన్నచోట సీనియర్ కార్యదర్శులు ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల వేళ ఎంపీడీవోలు ఇన్‌చార్జిగా కానీ, రెండేసీ చోట్ల బాధ్యతలు నిర్వహించడం కానీ కుదరదు. ఎంపీడీవోగానే పూర్తి బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

ఈ మేరకు ఇన్‌చార్జి ఉన్న చోట వారిని పూర్తిస్థాయి ఎంపీడీవోలుగా నియమిస్తూ అదనపు బాధ్యతలు తొలగిస్తున్నారు. ఖాళీ ఉన్నచోట కింది స్థాయి ఉన్న వారిని నియమిస్తున్నా ఆ స్థానం ఖాళీ అవుతుంది. పైగా కిందిస్థాయి ఉద్యోగుల్లో కొందరికి ఎన్నికలపై సరైన అవగాహన లేక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఎంపీడీవోలు మదన పడుతున్నారు. తాజాగా గ్రూప్-1 ఉద్యోగుల భర్తీ నేపథ్యంలో ఎంపీడీవో పోస్టులు ఎన్నుకున్న వారిలో ఐదు నుంచి ఏడుగురిని జిల్లాకు కేటాయిస్తారన్న ప్రచారం సాగుతోంది. కానీ కొత్త వారు శిక్షణ లేకుండా ఎలా విధులు నిర్వహి స్తారన్న చర్చ జరుగుతోంది.

ఘనంగా దుర్గామాత నిమజ్జనం



ఆసిఫాబాద్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న మహిళలు

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్/బెజ్జూరు/దహెగాం/జైనూర్ అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి, శారద మాతల విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. ఆసిఫాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శోభాయాత్ర నిర్వహించి పెద్దవాగులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వారు దుర్గ మాత, శారదదేవి విగ్రహాలను అందంగా అలంకరించి పట్టణంలో శోభా యాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీదుల గుండా భాజ భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దవాగులో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో సీఐ బాలాజీ వరప్రసాద్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం దుర్గాదేవి విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. శరన్నావరాత్రుల సందర్భం గా ఆయా కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలకు శోభాయాత్ర కన్నుల పండువగా చేపట్టారు. అనంతరం పెద్ద వాగులో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు బెజ్జూరు మండలంలో దుర్గామాత నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్టాపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు దుర్గామాత విగ్రహాల నిమజ్జనాన్ని ఆనందో త్సాహాల మధ్య భాజాభజంత్రీలతో శోభాయాత్ర నిర్వహించారు. దహెగాం మండలంలోని బీబ్రా, చిన్నరాస్పెల్లి, దహెగాం, గిరివెల్లి తదితర గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భాజా భజంత్రీల మధ్య వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు దాండియా, కోలాటం ఆడారు. అనంతరం భక్తులు సమీప పెద్దవాగు, ఎర్రవాగులో దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేశారు. జైనూర్‌లో దుర్గా మాతకు గణేశ్ నగర్, శివాజీ నగర్, విహకిర్ సెక్షన్ కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు డప్పుల వాయిద్యాల మధ్య ఆటాపాటలతో దుర్గామాతను సమీప చెరువులో నిమజ్జనం చేశారు.

పట్టువస్త్రాలు సమర్పించి.. మొక్కులు చెల్లించి..



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

సిర్పూర్(టి), అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు వేర్వేరుగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ లు నిర్వహించారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

పులి దాడిలో లేగదూడ మృతి

సిర్పూర్(టి), అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీలపల్లి అటవీ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన ఎల్కులె తిరుపతికి చెందిన లేగదూడపై పులి దాడి చేసి హతమార్చింది. ఈ మేరకు అటవీ శాఖాధికారులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గాంధీ చూపిన మార్గంలో నడుద్దాం



గాంధీ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గాంధీ చూపిన మార్గంలో నడుద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం సాధించడంలో యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాతగా నిలిచారన్నారు. గాంధీజీని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సక్షేమాధికారి శివకుమార్, తహసీల్దార్ రియాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్పీ కాంతిలాల్ పాటిల్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్ఐలు పెద్దన్న, అంజన్న పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగు సంఘ భవన్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జయదేవ్, కార్యదర్శి శివప్రసాద్, రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, అసర్ అహ్మద్, అంకయ్య, మురళీధర్‌రావు, పురుషోత్తం కుమా ర్, సత్యనారాయణ, నర్సయ్య, రాజేశ్వర్ స్వామి, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

ఆవుకు అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న సభ్యులు

బెల్లంపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టేకుల బస్తీ వద్ద మృతి చెందిన ఆవుకు గురువారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. రహదారిపై మృత్యువాతపడ్డ ఆవును గ్రామ శివారుకు తీసుకెళ్లి సభ్యులందరూ అంత్యక్రియలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు అశోక్, గోరక్ష విభాగ్ సభ్యులు అశోక్ యాదవ్, వంశీక్రిష్ణ, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి సదానందం తదితరులు పాల్గొన్నారు.

నూతన గనులను ఏర్పాటు చేస్తాం

- ఉద్యోగులకు సొంతింటి కలను నెరవేరుస్తాం
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి



మాట్లాడుతున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకే తలమానికమైన సింగరేణి సంస్థలో నూతన గనుల ఏర్పాటుకు శాయ శక్తులా కృషి చేస్తానని, గనుల ఏర్పాటుతోనే భావి తరాలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో గురువారం రాత్రి నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సింగరేణి కార్మికులు ఎదురు చూస్తున్న సొంతింటి కల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని పెంచాలన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన తాను గత సంవత్సరం దసరావేడుకల్లో ప్రజలు తాను మంత్రి కావాలని కోరుకున్నారని, ఇప్పుడు మంత్రిగా దసరా వేడుకలకు హాజరయ్యానని చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల్లో ఉద్యోగుల రక్షణకు యాజమాన్యాలకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల రక్షణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. తన తండ్రి కాకా వెంకటస్వామి సింగరేణి బీఐఎఫ్ఆర్‌లోకి వెళ్లినప్పుడు అప్పటిప్రభుత్వంతో మాట్లాడి 460 కోట్ల మారిటోరియం ఇప్పించి సంస్థను గట్టెక్కిం చారన్నారు. లక్ష మంది ఉద్యోగాలను కాపాడిన ఘనత తన తండ్రిదేనని తెలిపారు. తన నియోజకవర్గ పరిధిలోని మూత పడిన గనులను తెరిపించేందుకు ప్రణాళికలు రూపొందించానని చెప్పారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. సింగరేణి సంస్థను మరింత ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాలన్నారు. ఏరియా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల, వారి కుటుంబాల ఆహ్లాదం కోసం ప్రతి సంవత్సరం యాజమాన్యం దసరా వేడుకలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమానికి మంత్రి దంపతులు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రామ్‌లీలా కార్యక్రమంలో భాగంగా మంత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సప్త వర్ణాల బొమ్మను తన సతీమని సరోజవివేక్‌తో కలిసి అంటించారు. వేడుకల సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులను మంత్రి దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య, ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, పీఎం శ్యాంసుందర్, గుర్తింపు సంఘం బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి భీమనాధుని సుదర్శన్, నాయకులు రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

కాసిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాసిపేట గని కార్మికులందరు సమిష్టిగా పనిచేస్తూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని మందమర్రి జీఎం రాధాకృష్ణ అన్నారు. కాసిపేట 1వ గనిలో శుక్రవారం ఆయన పర్యటించి పనిస్థలాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రూప్ఏజెంట్ రాంబాబు, గని మేనేజర్ సతీష్, రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటి మేనేజర్ వెంకటేష్, సర్వేయర్ ప్రభాకర్, ఇంజనీర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం రాధాకృష్ణ

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ గంట పాటు సమయం కేటాయించి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని జీఎం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బెల్లంపల్లి జీఎం కార్యాలయంలో శుక్రవారం స్పెషల్ క్యాంపెయిన్ 5.0ను జీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సమాజం, పరిసరాల సంక్షేమానికి కృషి చేసే ఉద్దేశ్యంతో స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రోజులో ఒక గంట సమయం కేటాయించి మన చుట్టు ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.నరేందర్, ఏజీఎం జి.కృష్ణమూర్తి, డీజీఎం బెహర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం విజయభాస్కర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎం నరేందర్, ఏజీఎం జి కృష్ణమూర్తి, డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహర, ఎస్‌కె మదీనా భాష దితరులు పాల్గొన్నారు.



ఘనంగా దసరా ఉత్సవాలు

శ్రీరాంపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఆర్‌కే 6 గనిపై జీఎం ఎం. శ్రీనివాస్ దంపతులు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజచేశారు. ఆర్‌కే 6 గుడిసెలకు చెందిన అన్ని కుటుంబాల వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ శ్రీనివాస్, సంక్షేమాధికారి సురేందర్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శి సంఘం సదానందం, తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీరాంపూర్ ఏరియాలో దుర్గామాత నవరాత్రులు ముగిశాయి. మండళ్ల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

గనులపై శమీ పూజలు

మందమర్రిటౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఏరియాలోని కేకే 5 గని వద్ద గురువారం శమీ పూజలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జీ గని మేనేజర్ రవికుమార్ హాజరై వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం పండగ శుభాకాంక్షలు తెలుపకున్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి ఖర్చును తగ్గించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉత్పత్తి ఖర్చును తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించాలని జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ఏరియా అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత ఉత్పత్తిని సాధించాలన్నారు. వినియోగదారులకు సరైన సమయంలో నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. ఉత్పత్తి, భద్రత, నాణ్యత, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణకు సెక్యూరిటీ విభాగం సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏజీఎం(ఫైనాన్స్) బీభత్స, ప్రాజెక్ట్ అధికారులు ఎ. వి. రెడ్డి, వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, ఏజెంట్లు, డీజీఎంలు, ఇంజనీర్లు, ఎస్టేట్స్, పర్చేజ్, క్వాలిటీ, ఐటీ అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

ఘనంగా దసరా సంబరాలు

- శమీ పూజలు..రావణ దహనం...
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు



లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఆయుధాలకు పూజలు చేస్తున్న సీఐ, ఎస్సై



గూడెం ఆలయంలో శమీ పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



బెల్లంపల్లిలో ఆయుధ పూజ చేస్తున్న ఎమ్మెల్యే వినోద్, గన్‌మెన్‌లు



బెల్లంపల్లిలో జంబి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నాయకులు



దండేపల్లిలో దసరా వేడుకల్లో భాగంగా జమ్మికి వెళుతున్న గ్రామస్తులు

బెల్లంపల్లి: తిలక్‌మైదానంలో హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో రావణసురుడి దహన కార్యక్రమానికి ఎమ్మెల్యే వినోద్ హాజరై రావణసురుడి చిత్రపటాన్ని దహనం చేశారు. వాహనాలకు పూజలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గన్‌మెన్‌లు, ఎమ్మెల్యే ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రతిష్ఠించిన దుర్గామాత ఊరేగింపు కన్నులపండువగా కొనసాగింది. మహిళల కోలాటాలు, భజనలు ఆనందోత్సవాల మధ్య టపాసుల మోతతో కొనసాగించారు.

దండేపల్లి: గూడెం సత్యనారాయణ స్వామి దేవ స్థానంలో గురువారం ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణ నడుమ శమీ పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్‌స్వామి ఆధ్వర్యంలో వేదపండితులు దుద్దిళ్ల నారాయణ శర్మ, జమ్మి చెట్టుకు ప్రత్యేకపూజలు నిర్వహించి దసరా శుభాకాంక్షలు తెలుపుకన్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ కేవి సత్యనారాయణ ఉన్నారు.

●పోలీసుస్టేషన్‌లో ఎస్సై తహసీనోద్దీన్ ఆధ్వర్యంలో గురువారం ఆయుధాలకు పూజను నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

●దసరా పండుగల్లో భాగంగా ప్రజలు పాలపిట్టను చూసిన అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతి నిధులు జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ముందుగా ప్రజలు భక్తి శ్రద్ధలతో భక్తిగీతలు, బ్యాండ్ మేళలతో ఊరేగింపుగా జమ్మి చెట్టుకుచెరుకోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకుతో ఒకరికొ కరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై ఎండి తహసీనోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యావేక్షించారు.

జైపూర్: మండలంలో దసరా పండగను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో పిండివంటలు చేసుకున్నారు. సాయంత్రం శమీ వృక్షానికి పూజలు చేసి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

●మండలంలోని శెట్‌పల్లిగ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారి చీరకు వేల పాట ద్వారా రూ. 1.45 లక్షలు, కళశంకు రూ. 52,064, కాసుల హారంకు రూ. 11016రాగా మొత్తం రూ.2,09,220 వచ్చినట్లు నిర్వహకులు తెలిపారు. కాగా ఇందారం, టీకుమట్ల, రామారావుపేట, శెట్‌పల్లి, జైపూర్ గ్రామాల్లో గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతలను డప్పుచప్పుళ్ల మధ్య ఇందారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

కోటపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు దేవాలయాల్లో, దుర్గామాతకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ మంగళహారతులు డప్పుచప్పుళ్ల మధ్య శమీ వృక్షం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శమీ ఆకులను ఒకరికి ఒకరు ఇచ్చు కుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మందమర్రిరూరల్ : మండల వ్యాప్తంగా గురువారం దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు పూజలుచేసి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిర్రకుంటలో నాయకులు గందె రాంచందర్, ఒడ్నాల కొమురయ్య పాల్గొన్నారు.

భీమారం: మండలంలో గురువారం దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయం వద్ద శమీ వృక్షాన్ని ఏర్పాటు చేయగా ఆ లయ అర్చకులు పూజలు చేసిన అనంతరం ఒకరికి ఒకరు శమి ఆకులను ఇచ్చుకుని పండగ శుభాకాం క్షలు తెలిపారు.

కాసిపేట : మండలంలో గురువారం దసరా పండ గను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లలో పిండి వంటలను చేసుకున్నారు. పాలపిట్టను చూడడానికి వెళ్లారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజలుచేసి జమ్మిఆకులు ఒకరికిఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుసుకున్నారు.

'దసరా' జోష్...!

(5వ పేజీ తరువాయి)

గణనీయంగా వృద్ధి సాధించినట్లు వ్యాపారులు తెలిపారు. దసరా పండుగ నేపథ్యంలో పేరు గాంచిన షాపింగ్ మాల్‌లు, షోరూముల్లో ప్రజల ఆసక్తికి అనుగుణంగా పెద్ద మొత్తంలో స్టాకు ఉంచగా, ఊహించిన దాని కంటే రెట్టింపు అమ్మకాలు నమోదైనట్లు తెలుస్తోంది. మరోవైపు మాంసం అమ్మకాలు కూడా అధికంగానే ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 2 కోట్ల విలువగల మేకలు, చికెన్, మటన్ విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

లాభాల బోనస్ జమ చేయడంతో..

సింగరేణి కార్మికులకు యాజమాన్యం లాభాల బోనస్ అందజేయడంతో ఈ సంవత్సరం కొనుగోళ్లు ఊపం దుకున్నాయి. లాభాల బోనస్ 34 శాతం చెల్లించడంతో ప్రతి కార్మికుడికి సగటున రూ. లక్షా 95 వేల పై చిలుకు చేతికి అందడంతో దసరా కొనుగోళ్లపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మొత్తంగా ఈ ఏడాది ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకోగా, వ్యాపారం లోనూ వృద్ధి కనిపించడంతో ఆనందంలో మునిగితేలుతున్నారు.

యువతకు స్ఫూర్తిగా నిలవాలి



దండేపల్లిలో విఘ్ణనంద్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

దండేపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో యువతకు మీరే స్ఫూర్తిగా నిలిచి తోడ్పాటునందించాలని దండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎలుగూరి వేణు అన్నారు. గురువారం దండేపల్లి చెందిన పాత రమేష్ కేసరి దంపతుల పెద్ద కుమారుడు విఘ్ణనందన్ ఇటీవల గ్రూప్-1లో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగానికి ఎంపికైన సం దర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కష్టపడి చదవి ఉన్నత ఉద్యోగం సాధించడం చాలా అభినందనీయమన్నారు. గతంలో గ్రూప్ 4లో కొండా లక్ష్మణ బాపుజీ యునివర్సిటిలో హార్టికల్చర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూనే మరో కొలువు సాధించడన్నారు. అసందర్బంగా అతని అభినందించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ నాయకులు, సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

బెల్లంపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకూసం లింగదరిగూడ గ్రామానికి చెందిన సునార్కర్ భువనేశ్వర్ నీట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు గాను శుక్రవారం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు సన్మానించారు. నిరుపేద ఇంటికి చెందిన విద్యార్థి ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు శంకర్‌గౌడ్, హనుమంతు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి

జైపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎల్కంటి గ్రామానికి చెందిన జనగామ లింగమ్మ (70) అనే వృద్ధురాలు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందినట్లు ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన తుంగపిండి శివరామ్ అనే యువకుడు ఈ నెల 24న రాత్రి సమయంలో తన బైక్‌తో లింగమ్మను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇన్సెంటివ్ చెల్లించాలని రాస్తారోకో

రెబ్బెన, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అర్హులైన లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు స్పెషల్ ఇన్సెంటివ్ రూ.5,500 చెల్లించాలని గోలేటి సీహెచ్‌సీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రీజియన్ అధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించి స్పెషల్ ఇన్సెంటీవ్ రూ.5500 ఇప్పటి వరకు లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు అందంచలేదని దీంతో కార్మికులు పండగ పూట పస్తులు ఉన్నారని అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కారణంగానే కార్మికులకు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు స్పెషల్ ఇన్సెంటీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నర్సయ్య, కార్మికులు అశోక్, సతీష్, రాజశేఖర్, రాజలింగు, శ్రీకాంత్, శ్రీనివాస్, రవీందర్, రాజన్న, వెంకటేష్, హనుమంతు, శ్యాంరావు, విష్ణువర్ధన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జైపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల నుంచి జైపూర్‌కు వెళ్లే 33 కేవీ కుందారం ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

కొండ చిలువ కలకలం

తాండూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని మాదారంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గురువారం రాత్రి కొండ చిలువ సంచరించడంతో కాలనీ వాసులు ఆందోళనకు గురయ్యారు. అటుగా వెళ్తున్న యువకులు కొండ చిలువను గమనించి చంపివేశారు. ఇళ్ల సమీపంలో విష పురుగులు, పాములు సంచరిస్తున్నాయని సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొన్నారు.

సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విషజీవుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాసకులు

ఘనంగా ధమ్మ చక్ర పరివర్తన్ దివస్

వాంకిడి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ధమ్మ చక్రపరివర్తన్ దివస్‌ను మండలంలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. వాంకిడి, ఖమన, కనర్‌గాం, బెండార, బంబార, సరండి, ఖిరిడి, ఇంధాని తదితర గ్రామాల్లో పంచశీల్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్, గౌతమ బుద్ధుడికి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జైరాం ఉప్రె, దుర్గాజీ, అశోక్ మహోల్కర్, దుర్గం శ్యాంరావు, ఖమన సంఘం నాయకులు ఏడీఏ మిలింద్, టిమాజీ పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలో సహకారం సంఘం ఛైర్మన్ కొడప హన్ను పటేల్, మాజీ సర్పంచ్ కొడప ప్రకాష్, సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ అంబేడ్కర్ విగ్రాహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం నాయకులు కాంబ్లే బాబా సాహేబ్, కాంబ్లే అన్నారావ్, అన్నాబావు సాఠె సంఘం అధ్యక్షుడు దత్త,

మద్యం మత్తులో ఇద్దరు యువకులపై దాడి

మందమర్రిటౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఇద్దరు యువకులపై విచక్షణ రహితంగా దాడి చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ గురువారం దసరా సందర్భంగా పాల చెట్టు ఏరియాలో ఉన్న పచ్చిక రవితేజ, బండ రాకేష్ లపై మందమర్రిలోని ఆయా కాలనీలకు చెందిన జిల్లపల్లి ఆకాష్ అలియాస్ బన్ని, తోట మహేష్, రెండ్ల శ్రీకాంత్, దానబోయిన నవీన్‌కుమార్, పులి సతీష్ కర్రలు, బండలతో దాడి చేశారని తెలిపారు. పాల చెట్టు ఏరియాలో బైక్‌పై ఇద్దరు వెళ్తుండగా ఆటోకు అడ్డుగా వచ్చారని గొడవకు దిగారని తెలిపారు. తాగిన మైకంలో ఉన్న నిందితులు దాడి చేయడంతో రవిజేతకు తీవ్ర గాయాలయ్యాయని, అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు జిల్లపల్లి ఆకాష్, అతని స్నే హితుడు పరారీలో ఉన్నారన్నారు. వారిని కూడా పట్టుకుంటామన్నారు. ఇదే సంఘటనకు సంబంధించి గాయపడిన ఇద్దరు యువకుల్లో బండ రాకేష్, అతని స్నేహితుడు బొంతు మురళితో కలిసి కోట మహేష్‌ను చేతి కర్రలతో కొట్టారని ఈ దాడికి సంబంధించి కూడా కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

మంత్రిని కలిసి..శుభాకాంక్షలు తెలిపి



మంత్రికి జమ్మిపెడుతున్న కాంగ్రెస్ నాయకులు

మందమర్రిటౌన్, అక్టోబరు 3 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామికి గురువారం కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు జమ్మి పెట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రితో వారు కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

కాసిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవాపూర్ పంచాయతీ పెద్దాపూర్ కొలంగూడకు చెందిన గిరిజన రైతు ఆత్రం నాయకు (56) చికిత్సపొందుతూ గురువారం సాయంత్రం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆరు నెలల క్రితం వ్యవసాయపనులు ముగించుకుని ఎడ్లబండిపై ఇంటికి తిరిగి వస్తుండగా ఒక్కసారిగా బెదిరిన ఎద్దు పరుగులు తీశాయి. దీంతో ఎడ్లబండి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో నాయకుకు తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేశారు. ఆరు నెలలుగా ఇంట్లోనే మంచానికే పరిమితం కాగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లే ఆర్థిక స్తోమత లేక ఇంట్లోనే వైద్య సేవలందిస్తున్నారు. పరిస్థితి విషమించి గురువారం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

గుండెపోటుతో వ్యాపారి మృతి

కాసిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : ముత్యంపల్లికి చెందిన వ్యాపారి జిడుగు హరీష్ (43) గుండెపోటుతో గురువారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హరీష్‌కు వారం రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించారు. బుధవారం ఇంటికి వచ్చిన అనంతరం గురువారం మళ్లీ ఛాతిలో నొప్పి వస్తుందని కుప్పకూలిపోయాడు. కుటుంబీకులు ఆసుపత్రికి తరలించేలోగానే మృతిచెందాడు.. వారం రోజుల క్రితం వైద్యులు శస్త్ర చికిత్సలు చేసినా ఫలితం లేదని కుటుంబీకులు పేర్కొన్నారు. హరీష్ మృతితో వ్యాపార సంస్థలు బంద్ పాటించారు.

వైభవంగా దుర్గామాత నిమజ్జన ఉరేగింపు

నస్పూర్, అక్టోంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం దుర్గామాత నిమజ్జన ఉరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు. దుర్గామాత నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కార్మిక కాలనీలు, ఆయా వీధుల్లో నిర్వాహకులు భాజభజంత్రీలు, భక్తుల కోలాహలం, మహిళల నృత్యాలతో నిమజ్జన ఉరేగింపులు సాగాయి. దుర్గామాత నిమజ్జన ఉరేగింపుల సందర్భంగా నస్పూర్ ఎస్సై ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్మిక వాడల్లో ఉరేగింపులు నిర్వహించిన అనంతరం గోదావరి నదిలో శుక్రవారం రాత్రి అమ్మవారిని నిమజ్జనం చేశారు.

మందమర్రిటౌన్ : పట్టణంలోని ఆయా కాలనీల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. స్థానిక వెంకటేశ్వర ఆలయంలోని దుర్గామాతకు భక్తులు పెద్ద సంఖ్యలో పూజ లు చేశారు. ఉద్వాసన పూజలను ఆలయ అర్చకులు అనంతాచార్యులు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి ఊరు మందమర్రి మినీ ట్యాంక్ బండ్ చెరువులో నిమజ్జనం చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్ : దేవి నవరాత్రుల సందర్భంగా శుక్ర వారం జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఆలయాలు, మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. అంతకుముందు దుర్గామాతకు ప్రముఖులు ప్రత్యేక పూజలు చే శారు. మహిళల కోలాటాలు, నృత్యాలతో శోభా యాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో, రాళ్లవాగులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. సర్వజననీ సంస్థ దుర్గా మాత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బోడ ధర్మేందర్, రీణాదాస్, అత్తి సరోజ, రాజ్‌కుమార్, మంజుల, చైతన్య, సితార, వాణి, వాగ్దేవి, లక్ష్మీ పాల్గొన్నారు.



నస్పూర్‌లో కోలాటం ఆడుతున్న భక్తులు

చెన్నూరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత నిమజ్జనాన్ని శుక్రవారం చెన్నూరు పట్టణ, మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కోలాటం, నృత్యాల మధ్య శోభాయాత్రను కన్నుల పండగగా కొనసాగించారు. దుర్గామాత విగ్రహాలను పట్టణంలోని పెద్ద చెరువు, పట్టణ సమీపంలోని పంచకోశ ఉత్తర వాహిని తీరంలో నిమ్మనం చేశారు. సీఐ వాసుదేవరావు బందోబస్తు నిర్వహించారు.

కోటపల్లి : తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. వాహనాల్లో దుర్గామాత విగ్రహాలను పెట్టి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులు, యువతీ, యువకులు నృత్యాలు చేయగా మహిళలు మంగళహారతులతో శోభాయాత్రలో పాల్గొన్నారు. స్థానిక పెద్ద చెరువులో దుర్గామాత విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

దండేపల్లి: దేవీ శరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గదేవి అమ్మవారి శోభయాత్ర కనుల పండువగా సాగింది. దండేపల్లి మండలంలోని పలు గ్రామాలోని ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపలలో దుర్గదేవిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి పలు గ్రామాలోని పురవీదుల గుండా అమ్మవారి శోభయాత్ర నిర్వహించగా, భక్తులు కుటుంబసమేతంగా దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గూడెం, ద్వారక గోదావరి తీరంలో దుర్గబావాని నిమజ్జన చేశారు.



మంచిర్యాలలో దుర్గామాత శోభాయాత్ర



చెన్నూరులో నిమజ్జనానికి తరలుతున్న అమ్మవారు



కోటపల్లిలో అమ్మవారి శోభాయాత్రలో..



నిరుపేదలకు భరోసా..

● గొందిరాయల్స్‌తో సామాజిక సేవ



దేవాపూర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న గొంది రమణ దంపతులు (ఫైల్)

కాసిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సామాన్య, నిరుపేద కుటుంబాలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ సామాజిక రంగంలో విశేష సేవలందిస్తున్న గొంది రాయల్స్ చారిటబుల్ ట్రస్టువ్యవస్థాపక అధ్యక్షుడు గొందివెంకటరమణ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. దేవాపూర్‌కు చెందిన గొంది వెంకటరమణ 2001లో ట్రస్టు ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహిస్తూ అనేకసామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. గొందిరాయల్స్ నుంచి వందల మంది ఉత్తమ క్రీడాకారులను తయారు చేయగా జాతీయ స్థాయిలో రాణించారు. దేవాపూర్‌కు చెందిన బాలిక అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజేతగా నిలిచింది. ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన నిరుపేద విద్యార్థినులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రూ. 5వేలను ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నారు. మెడిసిన్‌లో మంచిర్యాంకు సాధించిన బాలికలకు రూ. 10,116 నగదు ఇస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాడు. చివరిచూపు చూసుకునేందుకు బాడీ ఫ్రీజర్‌ను ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటుకుంటున్నాడు.

'దసరా' జోష్..!



● పెరిగిన మద్యం అమ్మకాలు
● కళకళలాడిన వస్త్ర దుకాణాలు
● జిల్లాలో రూ.11.26 కోట్ల అమ్మకాలు నమోదు
● లాభాల వాటాతో జోరందుకున్న కొనుగోళ్లు

మంచిర్యాల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ ఈ సంవత్సరం ప్రజలకు మాంచి కిక్ ఇచ్చింది. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి మద్యం, ఇతర వ్యాపారాల్లో విక్రయాలు పెరడమే దీనికి నిదర్శనం. దసరాను పురస్కరించుకొని తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, లక్సెట్టిపేట ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో ఈ నెల 28,29,30 తేదీల్లో రూ. ఏకంగా 11.26 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. నాలుగు సర్కిళ్ల పరిధిలో మొత్తం 10,570 కేసుల లిక్కర్ అమ్మకాలు నమోదు కాగా 14,296 కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి.

పెరిగిన మద్యం అమ్మకాలు....

దసరా పండుగను పురస్కరించుకొని ఏ వ్యాపారం ఎలా ఉన్నా మద్యం అమ్మకాలు మాత్రం విపరీతంగా జరుగుతుండం విశేషం. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా పెరడంతో వ్యాపారస్థులు ఆనందోత్సాహాల్లో తేలియాడుతున్నారు. 2024లో దసరా సమయంలో మూడు రోజుల పాటు సాగిన మద్యం అమ్మకాల వల్ల అబ్కారీ శాఖకు రూ. 11.19 కోట్లు ఆదాయం సమకూరగా ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే రూ. 7 లక్షల విలువైన అమ్మకాలు అధికంగా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దసరా గాంధీ జయంతి రోజున రావడంతో ఆ రోజు మద్యం దుకాణాలు మూసివేస్తారనే ఆలోచనతో ఉన్న మద్యం ప్రియులు మూడు రోజుల ముందు నుంచే సరుకు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుకున్నారు.

యువతలో దసరా కిక్...

ఈ యేడు యువత దసరాను మస్తుగా ఎంజాయ్ చేశారు. దసరాకు మూడురోజుల ముందు నుంచి సాగిన మద్యం అమ్మకాలను పరిశీలిస్తే బీర్లఅమ్మకాలు ఊపందుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఏకంగా 14,296 కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. లిక్కర్‌తో పోల్చితే బీర్ల విక్రయాలు అధికంగా రూ.3కోట్ల 72లక్షలు నమోదయ్యాయి. అలాగే రెడీమేడ్ దుస్తుల షాపుల్లోనూ యువత కొనుగోళ్లు అధికంగా ఉన్నాయని వ్యాపారస్తులు తెలిపారు.

వస్త్ర దుకాణాల్లోనూ..

దసరా పండుగను పురస్కరించుకొని వస్త్ర దుకాణాలు ఈ సంవత్సరం కళకళలాడాయి. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం రూ. 50 కోట్ల మేర వ్యాపారం జరిగినట్లు అంచనా. గత సంవత్సరంతో పోలిస్తే వస్త్ర దుకాణాల్లో విక్రయాలు..

(తరువాయి 7లో)

వైభవంగా ఆయుధ పూజ

● పాల్గొన్న సీపీ అంబర్ కిషోర్ ఝా



ఆయుధాలకు పూజ చేస్తున్న సీపీ

మంచిర్యాల క్రైం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారంవిజయదశమి సందర్భంగా ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. విజయాలు చేకూర్చే విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలని, సుఖసంతోషాలు కలిగించాలని కోరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీభాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, భీమేష్, రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను కొనసాగించాలి

● డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

మంచిర్యాల క్రైం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గాంధీ వల్లనే దేశానికిస్వాతంత్రం సిద్ధించిందని, ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రజాస్వామ్యంలో గ్రామీణ స్థాయిలో ఫలాలు అందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి, తూముల నరేష్, తాజా మాజీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం... గ్రామాల అభివృద్ధే ఎజెండా



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సత్యపాల్‌రావు

కాసిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : దేవాపూర్ ఓరియంట్ (అదాని) సిమెంట్ కంపెనీ కార్మికుల సంక్షేమం, కంపెనీ ప్రభావిత గ్రామాల అభివృద్ధే ప్రధాన ఎజెండాకు తమ యూనియన్ పనిచేస్తుందని గుర్తింపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు అన్నారు. గురువారం దేవాపూర్‌లో అంబులెన్స్‌ను జెండాఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తమయూనియన్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచి నెల రోజులు కావస్తుందని, కార్మికుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించామన్నారు. పర్మినెంటు కార్మికులకు దసరా బోనస్ రెండేళ్లకు గాను రూ. 6 వేలు, కాంట్రాక్టు కార్మికులకు రూ. 1000 పెంచామన్నారు. కార్మికుల మెడిక్లయిమ్‌ను రూ. 4 లక్షలకు పెంచడంతో పాటు కార్మికుల తల్లిదండ్రులకు కూడా వైద్యసేవలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఇటీవల అనారోగ్యం బారిన పడి మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు శంకరయ్య, పర్మనెంటు కార్మికుడు బీఎం శ్యామ్‌ల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి బాధిత కుటుంబాలకు తమ యూనియన్ భరోసా కల్పించిందన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ఓరియంట్ డిస్పెన్సరీలో మెరుగైన వైద్యం అందించేందుకు అంబులెన్స్‌ను అందుబాటులోకి తేచ్చామన్నారు. ఈ అంబులెన్స్ ప్రతిగ్రామానికి ఉదయం, సాయంత్రం వెళ్లి రోగులను ఆసుపత్రికి చేర్చడంతో పాటు తిరిగి ఇళ్లకు చేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్మికులు కంపెనీ క్వార్టర్లు చిన్నగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని, దేవాపూర్‌లోని నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయనకు విన్న వించగా సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్మిక సంఘాల నాయకులు మహేందర్, మేరుగు శంకర్, సిడాం అచ్చు తరావు, కాల్వ సతీష్‌రెడ్డి, బొల్లు రమణారెడ్డి, జనార్ధన్, బాపు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి



లక్షెట్టిపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

● సీపీ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల క్రైం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి) : జాతిపిత మహాత్మా గాంధీచూపిన మార్గాలను ప్రతీ ఒక్కరు అనుసరించాలని రామ గుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, గాంధీచూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, భీమేష్, రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టి పేట: పట్టణంలోని స్థానిక ఐబీ వద్ద గల గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి, ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రావు, నా యకులు శ్రీనివాస్, శ్రీధర్, నవాబ్, రమేష్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చి త్రపటానికి మున్సిపల్ కమిషనర్ రాజలింగు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, దండేపల్లి మండల వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. దండేపల్లి బస్టాండ్ వద్ద గాంధీ విగ్రహానికి సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వర్తక వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భీమారం : మండలంలో గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీది ప్రముఖ పాత్ర అని శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా జీఎం కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

స్వచ్ఛతాహీ సేవా 5.0 ప్రారంభం

జీఎం కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవా 5.0ను జీఎం శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశాన్ని స్వచ్ఛంగా తయారు చేసేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీ ఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎం (పర్సనల్) అనిల్‌కుమార్, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంచె లేని ట్రాన్స్‌పార్మర్..పొంచి ఉన్న ప్రమాదం



రెబ్బనపల్లి వెళ్లే రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌పార్మర్, కింద తీగలు

దండేపల్లి అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట నుంచి రెబ్బనపల్లి, యెల్లారం వెళ్లే రోడ్డు పక్క పంట పొలాల వద్ద కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ తీగలతో ప్రమాదంపొంచి ఉంది. ఈ ట్రాన్స్ పార్మర్‌ను పొలాలతో పాటు రహదారికి అను కొని ఏర్పాటు చేశారు. గద్దె ఎత్తు తక్కువగా ఉండటంతో దానిని విద్యుత్ తీగలు కింద వరకు ఉన్నాయి. ప్రతిరోజు ఈ దారి గుండా విద్యార్థులు, ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. ఈగుండా పశువులు వెళుతుంటాయి. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ట్రాన్స్‌పార్మర్ గద్దె ఎత్తుగా పెంచాలని, లేదా దాని చుట్టు కంచె ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు, రైతులు కోరుతున్నారు.

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



వెంకటేశ్వర స్వామి పల్లకి మోస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి దంపతులు



జమ్మి చెట్టుకు శమీ పూజలు చేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు

మందమర్రిటౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దుర్గామాత ఆశీస్సులు అన్నివర్గాల ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు రాష్ట్ర ఉపాధికల్పన, కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. దసరా పండగ సందర్భంగా గురువారం రాత్రిస్థానిక వెంకటేశ్వర ఆలయంలో మంత్రి దంపతులు పూజలు నిర్వహించారు. కుటుంబీకులపేరిట అర్చనలు చేయించారు. వేద పండితులు అనంతాచార్యులు ప్ర సాదాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ దుర్గా మాతను దర్శించుకుంటే అంతామంచే జరుగుతుంద న్నారు. 54ఏళ్లగా దుర్గామాతను ఇక్కడ ప్రతిష్ఠిస్తున్న ఆలయ కమిటీసభ్యుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం వెంకటేశ్వరస్వామి పల్లకి సేవలో పాల్గొన్నారు. సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజ శేఖర్‌లు బందోబస్తు నిర్వహించారు. జీఎంరాధాకృష్ణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య, ఎస్ వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, బ్రాంచ్‌కార్యదర్శి సలేం ద్రసత్యనారాయణ, ఏరియాకార్యదర్శి భీమనా ధుని సుదర్శన్ పాల్గొన్నారు.

నస్పూర్ : జిల్లావ్యాప్తంగా విజయదశమి పర్వదినాన్ని గురువారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆలయాల వద్ద వాహనాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తి శ్రద్ధలతో భాజభజంత్రీలతో జమ్మి చెట్టు వద్దకు చేరుకుని పూజలు చేశారు. శమీపూజా కార్యక్రమం అనంతరం జమ్మిఆకుతో ఒక్కరికొక్క రూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయంత్రం నాగార్జున కాలనీ ప్రాణహిత మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాంలీల మహోత్సవం నిర్వహిం చారు. రావణ దహనం చూడడానికి స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రూరల్‌సీఐ అశోక్ ఆధ్వర్యంలో నస్పూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

లక్షెట్టి పేట: దసరా పండగను పురష్కరించుకుని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయుధ పూజ నిర్వహించారు. పట్టణ పురోహితులు కొత్తపల్లి భరద్వాజ్ శర్మ ఆధ్వర్యంలో సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ పండితులు పూజలు నిర్వహించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఉన్న జంబి చెట్టుకు పూజలు నిర్వహించి వాహనపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా దసరా పండగను గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దుర్గామాతకుపూజలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి జమ్మిచెట్టుకు పూజలు చేసి జమ్మి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవినవరాత్రులు నిర్వహిస్తున్న నేపధ్యంలో జిల్లా కేంద్రంలోని విశ్వనాధ ఆలయం, తదితరఆయాల్లో, మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతలకు ప్రత్యేకపూజలు చేశారు. విశ్వనాధ ఆలయం ప్రధానఅర్చకులు నరహరిశర్మ మాట్లాడుతూ ప్రజలందరు సంతోషంగా ఉండాని చండీ హోమం, తదితర పూజలు చేసినట్లు తెలిపారు.



నస్పూర్‌లో రావణ దహన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు

విజయదశమి ప్రజలకు విజయాలు అందించాలి

● డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

మంచిర్యాల క్రైం : విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలను చేకూర్చాలని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. విజయదశమి సందర్భంగా గురువారం విశ్వనాథాలయం నుంచి దుర్గామాత రథయాత్రలో ఆమెతో పాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. రథయాత్ర అనంతరం శమీపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి, తూముల నరేష్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



దుర్గామాతకు సింధూర పూజ చేస్తున్న మహిళలు



రామ్‌నగర్‌లో పూజలు చేస్తున్న మహిళలు